# 27 నక్షత్రములకు, నవరాత్రి ప్రత్యేక కార్యక్రమము

జాతకంలో ధనం ఎప్పుడు ప్రాప్తిస్తుంది?

1. మేషరాశి – లగ్నం లో శుక్రుడు, గురువు, కుజుడు, శని, తమ స్వంత రాశుల్లో, ఉచ్ఛ స్థితిలో ఉంటే- ఈ జాతకం గల వారు, కోటీశ్వరులు అవుతారు.
2. మేష లగ్నంలో – కుజునితో పాటు, బుధ, శుక్ర,శని ఉంటే, వీరు కోటీశ్వరులు అవుతారు.
3. మేష లగ్నంలో, కుజ, మకరం లేక కుంభ రాశి లో ఉన్నప్పుడు, ఈ జాతకులు తమ 15 వ సం. శత్రువులను అణచివేసే శక్తి మంతులుగా, కోట్లకు ధనం సంపాదిస్తారు.
4. మేష లగ్నంలో, గురువు + చంద్రుడు, ఈ 2 గ్రహాల కలయిక, వృషభ, కర్కాటక, సింహ లేక ధనుస్సు రాశిలో జరిగితే, ఇది గజ కేసరి యోగం అవుతుంది. ఈ యోగం ఎవరికీ వస్తుందో, వారికి ధనం ఆకస్మికంగా, షేర్లలో గానీ, లాటరీ లో గానీ ఊహించని విధంగా వస్తుంది.

1. మేష లగ్నంలో- కుజ, శని,శుక్ర, బుధ గ్రహాల కలయిక జరిగితే, మహా ధనవంతుడు అవుతారు. అనగా కుబేర స్థితికి చేరుకుంటారు.

---

2. మేష లగ్నంలో సూర్యుడు, 5 లో ఉండి, శని, చంద్రుడు, గురువు, ఈ వీనిలో ఏ గ్రహమైనా, లాభం లో ఉంటే, జాతకుడు, గొప్ప ధనవంతుడు అవుతారు.

---

వృషభ రాశి – లగ్నంలో, శుక్రుడు బలంగా ఉండి, ఆ శుక్రుని శుభ గ్రహాలు చూస్తుంటే లేక శుభ గ్రహాలు లగ్నాన్ని చూస్తుంటే, లగ్న శుక్రుడు, నిశ్చలంగా ఉంటే జాతకుడు దుర్భల శరీరంలో ఉంటారు. అందరి లోకి ధైర్యంగా ముందుకు రాలేరు. వచ్చినా ధైర్యంగా మాట్లాడలేరు. వీరి శరీరం మిక్కిలి బలహీనంగా ఉంటుంది.

---

బుధ బలంగా ఉండి, అన్నీ శుభ గ్రహాలు బుధ గ్రహాన్ని చూస్తుండగా, ఈ శుభ గ్రహాలు పంచమ స్తానంలో ఉండి, ఇరు వైపులా వ్యతిరేకత(ఆపోజిట్) గ్రహములుంటే, వీరికి సత్ సంతానం కలుగదు. సంతానం ఎందుకు కలుగ

లేదో ఈ కారణం అర్ధమయింది కదా. ఇలాగే అనేక రాశులు మారితే అనేక కారణాలు వల్ల సంతానం కలగదు.

వృషభ రాశి వారికి, కుజ బలంగా లేక పోయినా, కుజ దోషం ఉన్నా, వీరి గృహస్థ జీవితం సుఖంగా సాగక అనేక క్లేశాలు కలుగుతుంటాయి.

వృషభ రాశి వారికి, బుధ గ్రహం, బలం లేకుండా నిర్బలంగా ఉండి, కేంద్రంలో చంద్ర యోగం ఉంటే ఈ రాశి వారు జీవితంలో ధనవంతులు కావటం కష్టం.

---

I. <u>మిధున రాశికి</u> – 2,3,5,9, స్థానాల్లో, లాభ స్థానంలో, శుభ గ్రహాలకు, బుధుడు చూస్తుంటే వీరికి ఆరోగ్యవంతమైన శరీరం ప్రాప్తి అవుతుంది.

---

II. మిధున రాశికి – బుధుడు, గురు కేంద్రాదిపతి, దోష స్థానాల్లో ఉంటే, ఆరోగ్యంగా ఉండాలనే కల ఎన్నడు నెరవేరదు.

---

మిధున రాశిలో, చంద్ర గ్రహానికి, ఇరువైపులా, 2 శుభ గ్రహాలుండాలి. లేదా చంద్రుని శుభ గ్రహాలు చూస్తుండాలి. లాభ స్థానం శుభ గ్రహం

ఉండాలి. లగ్నంలో ఈ గ్రహ స్థితి ఏర్పడితే, మిధున రాశి వారికి అపార లక్ష్మీ కటాక్షం ఏర్పడుతుంది.

---

<u>**కర్కాటక రాశి:**</u> వీరికి లగ్నంలో చంద్రుడు బలంగా ఉండి, ఆ చంద్రునికి, ఇరువైపులా, ధన లాభ స్థానాలలో శుభ గ్రహాలు చూస్తుంటే, వీరికి లక్ష్మీ కటాక్షం వలన <u>విపరీతంగా ధనం వస్తుంది.</u> ఇదే గ్రహాలు నిర్భలంగా ఉంటే, వీరి జీవితాలు, ఆర్ధిక స్థితి బాగలేక, జీవితం అశాంతి మయం చేస్తుంది.

---

<u>కర్కాటక రాశి:</u> వారికి, సప్తమ స్థానం సప్తమాధిపతి, శని, నిశ్చలంగా ఉంటే, వీరి గృహస్థ జీవితం చాలా చెదిరి పోతుంది.

---

కర్కాటక రాశిలో – 5 వ స్థానం బలంగా, ఉండి, కుజ బలంగా ఉండి, కుజునిపై శుభ దృష్టి ఉంటేనే, ఉత్తమ సంతానం లభిస్తుంది. ఈ గ్రహ యోగాలన్నీ నిర్భలంగా ఉంటే, సంతానం కలగాలి అనే కోరిక, అలాగే ఉండి పోతుంది. నెరవేరదు.

---

**సింహ రాశి:** సింహ లగ్నంలో బుధుడు బలంగా ఉండి, శుభ గ్రహాలు చూస్తుండాలి. ఇవి ధన, లాభ భావాలతో నిశ్చలంగా ఉండాలి. ఈ గ్రహ యోగంలో, సింహ రాశి వారికి శ్రీ మహా లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

---

సింహ రాశికి – బుధుడు బలంగా లేక పోయినా, పాప గ్రహాలు, కేంద్ర యోగంలో ఉన్నా, ఈ గ్రహ యోగం, సింహ రాశి వారిని, నిరుపేదగా చేసి లక్ష్మీ కటాక్షం పొందాలనే కళను, అలాగే ఉంచి వేస్తుంది.

---

సింహ రాశి వారికి, శుభ గ్రహాలు లగ్నంలోని పంచమ స్థానం లో ఉండి, ఈ 5 స్థానాధిపతి బలంగా ఉండాలి. ఈ స్థానం శుభ గ్రహాలు చూస్తుండాలి. ఇటువంటి యోగం కలిగితే, వీరికి అద్భుతమైన సంతానం కలుగుతుంది.

---

**కన్యా రాశి** ని – శుక్ర గ్రహాని, బలమైన శుభ గ్రహాలు చూస్తుండాలి. 2, 12, స్థానాలపై,శుభ గ్రహాల దృష్టి ఉండాలి. కేంద్రం లోని ప్రధాన గ్రహాదిపతికి దోషం ఉండకూడదు. ఇటువంటి గ్రహ యోగం ఏర్పడితే, ఆరోగ్యం, దీర్ఘాయువు పొందుతారు కన్యారాశి వారు.

---

కన్యా రాశికి, 7 వ స్థానంలో – శుక్రుడు, 2, 12 స్థానాలలో, శుభ గ్రహాల దృష్టి ఉంటే ఈ గ్రహ స్తితులన్నీ కలసి వస్తేనే గురువుంటే కేవలం, ఆ గురువు ఒక్క దీవెన వల్లనే, వీరు గొప్ప ధనవంతులవుతారు.

పై గ్రహ స్థితులు, వ్యతిరేకంగా ఉంటే, ధనవంతులు కావాలన్న, వీరి కల నెరవేరదు.

---

**తుల:** లగ్నంలో బలంగా కుజుని శుభ గ్రహాలు చూస్తుండాలి. లగ్నంలో, శుభ గ్రహాలు, సప్తమంలో, ఉత్తమ గ్రహాలుండాలి. దీని వలన, గొప్ప యోగం సిద్ధించి, వీరి గృహమయ జీవితం, సుఖ మయమవుతుంది. పై గ్రహ స్థితి ఏ మాత్రం మార్పులు కలిగినా, వీరి గృహస్థ జీవితం దుఃఖ దాయక మవుతుంది.

---

**వృశ్చిక రాశి:** వీరికి, లగ్నం లో గురువు బలంగా ఉండి, శుభ గ్రహాలు చూస్తుంటే, లక్ష్మీ కటాక్షం కోసం వీరు చేసే వ్యాపారాలు 100% ఫలితం ఇస్తాయి. పై ఈ గ్రహ యోగము లేనట్లయితే, వీరి కల అసంపూర్ణవుతుంది.

వృశ్చిక రాశి లగ్నంలో బలంగా శుక్రుడు, ఇతర శుభ గ్రహాలు చూస్తుంటే, 7 స్థానంలో, శుభ గ్రహాలు ఉండాలి. దీని వలన వీరి జీవితం చాలా సుఖ శాంతుల మయం అవుతుంది.

పై విధంగా,"గ్రహయోగం" లేనట్లయితే అపరిమితంగా కష్టాలకు గురి చేసే, స్త్రీ భాగస్వామి అవుతుంది.

---

**ధనుస్సు రాశి:** లగ్నం లో దోషం ఉండరాదు, శుభ గ్రహాలు చూస్తుండాలి. అప్పుడు, మంచి ఆరోగ్యం, దీర్ఘాయువు ఉంటుంది.

ధనుస్సు రాశి వారికి- 5 వ స్థానాన్ని శుభ గ్రహాలు చూస్తుండాలి లేదా 5 లో గ్రహాలు శుభంగా ఉంటే, యోగ్యత గల పిల్లలు జన్మిస్తారు. వీరి వల్ల తల్లిదండ్రులు కీర్తి పొందుతారు. ఇందుకు విరుద్ధంగా గ్రహ స్థితి ఉంటే, తమ పిల్లల వల్ల తీవ్ర దుఃఖం అనుభవించవలసి వస్తుంది తల్లిదండ్రులు.

---

**మకర రాశి:** లగ్నంలో శని బలంగా ఉండాలి. లగ్నం శుభ గ్రహాలు చూస్తుండాలి. శుభ గ్రహాలు, కేంద్రం యొక్క త్రికోణంలో స్థిరంగా ఉండాలి.

ఈ "గ్రహ యోగం" పట్టాలి. మకర రాశి వారు, కోట్లకు పడగలెత్తి, కీర్తి పొందుతారు. లేదా, కేంద్ర యోగం ఏర్పడితే మకర రాశి నిర్ధమలవుతారు.

---

**కుంభ రాశి:** లగ్నం బలంగా ఉండాలి. 2 శుభ గ్రహాలు చూస్తుండాలి. కేంద్రం లో గానీ, త్రికోణంలో గానీ ఈ 'గ్రహయోగం' కలిగితే, వీరికి లక్ష్మీ కటాక్షం కలుగుతుంది. లేనిచో, ఏదీ కలసి రాదు.

---

**మీన రాశి:** ధనాధిపతి అయిన కుజుని, బలమైన శుభ గ్రహాలు చూస్తుండాలి. లేదా లాభ స్థానంలో, శుభ గ్రహాలు, నిశ్చలంగా ఉండాలి. ఈ గ్రహ యోగం వస్తే, మీన లగ్నం వారికి, అపార మహాదైశ్వర్య ప్రాప్తి లక్ష్మీ కటాక్షం ప్రాప్తిస్తుంది.

ఇదే మీన రాశి వారికి, పై లాగున కాక 'కేంద్ర యోగం ఏర్పడితే' నిరుపేదలవుతారు.

---

ఎందుకు ధనం ప్రాప్తిస్తుంది? ఎందుకు ప్రాప్తించదో, ఎందుకు సంతానం కలుగుతుంది, ఎందుకు కలగదో, ఎందుకు కుటుంబంలో కలహాలు, ఇవన్నీ ఎందుకు కలుగుతున్నవో, 'గ్రహ యోగం' వల్ల అది స్పష్ట మవుతుంది.

2020 Aug 13 నుండి, అనేక నెగటివ్ విషయాలు ప్రపంచంలో జరిగిపోయాయి.

1. కాలిఫోర్నియా వైల్డ్ ఫైర్స్
2. మిడ్ వెస్ట్ ధీరిచ్ స్టామ్
3. Beerut ఎక్స్ప్లోజన్
4. కోవిడ్-19 కరోనా వైరస్ –ప్రపంచాన్ని, సర్వ నాశనం చేసింది.
5. వెనూజిలియన్ హ్యూమానిటేరియన్ and రేఫ్యుజీ క్రైసిస్
6. ఏమన్ హ్యూమానిటేరియన్ క్రైసిస్
7. మాన్సూన్ క్లౌడ్స్ – in సెవరల్ కంట్రీస్
8. సదరన్ U.S బార్డర్ హ్యూమానిటేరియన్ క్రైసిస్
9. Puerto Rico earth quake
10. Spring Tornaado in usa

కరోనా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను, ఎన్నో రంగాలలో చిన్నా భిన్నం చేసింది. లక్ష్మీ కటాక్షానికి ఎందరో దూరమయ్యారు.

ఇటువంటి పరిస్థితులలో, దాదాపు, 50 మంది పైగా జ్యోతిష్య పండితులతో మాట్లాడిన పిదప, ఇపుడు ఎవరెవరు,

జీవితంలో ఈ గ్రహ యోగం, positive గ పొందాలంటే ఏం చేయాలి? అన్న దానికి, సమాధానం ఏంటి. భార్యాభర్తల మధ్య నిరంతరం మనస్పర్ధలు తలెత్తటంలో, విరోధాలు పెరుగుతున్న సమయమిది. మనస్పర్ధలు తొలగిపోయి, దంపతుల మధ్య అభిమానాలు, ఉత్పన్న మవటం తో పాటు ప్రగాడమవుతుంది. ముందున్న అందరి జీవితాలు సుఖమయం కావాలంటే ఏం చేయాలి?